# ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలి

- తెలుగు ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు
- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి క్రోధినామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు మిగతా 2లో..

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 09, ఏప్రిల్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# కార్యకర్తలే దిశా నిర్దేశకులు

- వారి అండతో గెలుస్తా..
- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
- నామ జీవితం తెరిచిన పుస్తకం : తాతా మధు
- అజాత శత్రువు నామ : తాతా మధు
- రఘునాధపాలెం మండలం చిమ్మపూడి లో నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన బీఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల ఎన్నికల సన్నాహాక సమావేశంలో నామ నాగేశ్వరరావు , తాతా మధు







రఘునాథ పాలెం, కెరటం న్యూస్: ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.... బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు కంకణ బద్ధులై అందరూ కలిసి మెలిసి పని చేసి, తన విజయానికి కృషి చేయాలని బీఆర్ ఎస్ ఖమ్మం మిగతా 2లో...

## స్మార్ట్ కిడ్జ్‌లో తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు



3లో

## ఇఫ్తార్ విందు సకల ఉద్యోగుల ఐకమత్యానికి నాంది

3లో..



## ఖమ్మం నగరంలో మంత్రి పొంగులేటి పర్యటన

4లో..






# కార్యకర్తలే దిశా నిర్దేశకులు

(మొదటిపేజీ తరువాయి..)

పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రఘునాధపాలెం మండలం చిమ్మపూడిలో నామ విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహాక సమావేశంలో నామ, ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ గొంతుకై తెలంగాణ ప్రయోజనాలు సాధించేందుకు బీఆర్ ఎస్ ఎంపీ లు గెలిపించుకోవాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ నుంచి బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలు ఏనాడు జిల్లా గురించి గాని రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. కేంద్రం నల్ల చట్టాలు తీసుకొచ్చి, మీటర్లు పెట్టాలని చూస్తే కోట్లాడి అడ్డుకున్నానని అన్నారు. తనను గెలిపించి పార్లమెంట్ కు పంపి కేసీఆర్ కు అండగా నిలవాలని నామ కోరారు .జిల్లాలో రూ.8వేల కోట్ల విలువైన రాష్ట్ర రహదారుల ను జాతీయ రహదారులుగా మార్చాను. వీటిలో కొన్ని ఇప్పటికే పూర్తి కాగా మరికొన్ని పురోగతిలో ఉన్నాయని చెప్పారు. పార్లమెంట్ లో రాష్ట్ర ప్రయోజనాలు కోసం కొట్లాడే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీ లకే సాధ్యమని అన్నారు. కష్టకాలంలో కేసీఆర్ కు అందరం. మద్దతుగా నిలుద్దామని అన్నారు. మీ అందరి కృషి వల్లనే గతంలో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే ఉత్తమ పార్లమెంటేరియన్గా రాష్ట్రానికి పేరు తెచ్చానని అన్నారు. మళ్లీ ఇప్పుడు కూడా గెలిపిస్తే మరింత అభివృద్ధి ని సాధిస్తానని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాబోయే ఐదేళ్లు కార్యకర్తలకు, ప్రజలకు కొండంత అండగా ఉంటారని అన్నారు. నామ జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. నామ అజాత శత్రువు అన్నారు. అందరి వాడని, మంచి మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా కేసీఆర్కు మద్దతుగా నిలవాలన్నారు. నామను గెలిపించుకు ంటే గల్లీ నుంచి ఢిల్లీ దాకా అండగా ఉంటారని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నామ నాగేశ్వరరావు గెలుపు మనందరి బాధ్యత అన్నారు. నామ అంటే పోరాట స్పూర్తి అన్నారు. ఎంపీ గా విభజన సమస్యలపైన, రాష్ట్రానికి రావసిన నిధులు, ప్రాజెక్టుల గురించి కోట్లాడి ఎన్నో సాధించారని అన్నారు. పార్టీ నాయకులు గుత్తా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు రఘునాధపాలెం మండల అధ్యక్షులు వీరూ నాయక్, నాయకులు తాళ్లూరి జీవన్, కుర్రా భాస్కర్ రావు, మద్దినేని వెంకట రమణ, హరిప్రసాద్ , మెంటెమ్ రామారావు,వెంకటేశ్వర్లు, దొంతు సత్య నారాయణ, గొర్రె శ్రీను, దేశిగాని నర్సయ్య, చెన్నబోయిన సైదులు, భద్రయ్య, కోటేశ్వరరావు, ముత్తయ్య, గంగిరెడ్డి విజయారెడ్డి,నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్ తో పాటు చిమ్మపూడి, కోటపాడు, కోయచెలక, రేమిడిచెలక, పాపటపల్లి, జీకే బంజర తదితర గ్రామాల నాయకులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. 'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ క్రోధి నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి' అని అభిలాషించారు. ఈ క్రోధినామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలన్నారు.

## కోపం....మంచిదే!

వ్యక్తి కోపం తనకే శత్రువు
వ్యవస్థ కోపం ఓ పోరాట క్రతువు
దున్నపోతు బలం
సమాజపు నడక కోసం
శునకపు విశ్వాసం
సకల జనావళి ప్రమోదం కోసం
మా తీవ్రమైన కోపం
రాజ్యహింస రాజేసే
దమన నీతిపై
జనాలను పీడిస్తున్న
అవినీతిపై
ఇప్పుడిక తిరుగుబాటు
తప్పనిసరి తక్షణ కర్తవ్యమని చెప్పవే
ఓ ముప్పై ఎనిమిదేళ్ళ
క్రోధినామ వత్సరమా,
అలాగైతేనే నీకు సాదరాహ్వానం
ఎన్నికల కలలు
కలలుకాకుండ
కల్లలు కాకుండా
ఆరు రుచులే కాదు
శాంతి సామరస్యం
కలకాలం వెల్లివిరిసేలా
నిలబడనివ్వుజి
కాకి గూటిలో పొదగబడ్డా
కోకిలవైలోక కళ్యాణ గీతమే
ఆలపించు లేదా
నీ జట్టు కటీఫ్
నీ జుట్టూ కట్టీఫే

నీ కంటకతత్వ సవాలుకు
ఇక మా క్రోధత్వమే జవాబు
అర్థమైందనుకుంటా
నువ్వే కాదు
మేమూ క్రోధుల మౌతాం
విప్లవ యోధులౌతాం.



**కపిల రాంకుమార్ ఖమ్మం**
**9849535033**

# సంపూర్ణ గ్రామ వికాసం మోడీ జీతోనే సాధ్యం

- **మరోసారి మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే అన్ని గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయి**
- **ఖమ్మం భాజపా పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే ఖమ్మం నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అయన సోమవారం నాడు మధిర నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మురికి కాలువలు, సీసీ రోడ్లు, వీధిలైట్లు, శ్మశానవాటికలు నిర్మాణం చేసింది మోడీ ప్రభుత్వమే అన్నారు. కేంద్రంలో మూడో సారి మోడీ ప్రభుత్వం రావాలంటే కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర నియోజకవర్గంలో వినోద్ రావు విస్తృతంగా పర్యటించారు. ఎర్రుపాలెం మండలం కేంద్రంలో ఉపాధి హామీ కూలీలను కలుసుకున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉపాధి హామీ పథకాలు అందుతున్నాయో లేదో వాకబు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం అభ్యర్థిగా తనని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ పథకాలు త్వరగా చేరువయ్యేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ–పేద ప్రజల కొరకు నరేంద్రమోదీ గారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, ఎన్ ఆర్ ఈ జీ సీ పథకం కింద రైతులు పండ్ల తోటలు పెట్టుకోవడానికి, మరియు పశువుల కొట్టాలు నిర్మించుకోవడానికి ఇలాంటి అనేక రకాలైన పథకాలు రైతుల కోసం అమలుచేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వర రావు గారు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నూతక్కి నర్సింహారావు , రాష్ట్ర ఎస్సి మోర్చా కార్యదర్శి పెరుమాళపల్లి విజయరాజు ,జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వర్ రావు ,జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివ రావు ,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, దేవరకొండ కోటేశ్వర్ రావు , పుప్పాల చంద్రమౌళి , పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ , రూరల్ అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి ,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కరంగుల మురళి , బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభ, ఎర్రుపాలెం మండల దళిత మోర్చా అధ్యక్షులు గరికపాటి పురుషోత్తం, కిసాన్ మోర్చా మండల కార్యదర్శి రావిరాల అచ్చరావు ,%ఎతీజూం% జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, %ఎతీజూం% జాతీయ ప్రధాన కార్యదర్శి మాచర్ల క్రాంతి కుమార్, కొండూరు రాజేష్, మారాశాకట్ల స్వర్ణకర్ పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు సకల ఉద్యోగుల ఐకమత్యానికి నాంది

- ఉద్యోగులందరిని ఐక్యం చేయడమే తమ లక్ష్యం
- ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవడం సులభతరం
- తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఆత్మీయ ఇఫ్తార్ విందు ఉద్యోగుల ఐకమత్యానికి నాంది పలికిందని, ఉద్యోగులందరిని ఐక్యం చేయడమే తమ లక్ష్యమని, ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవడం సులభతరమౌతుందని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రితో పాటు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మొదటిసారిగా ముస్లిం ఉద్యోగ సోదరులకు ఆదివారం సాయంత్రం ఖమ్మం నగరంలోని టీజీవో భవనంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ... పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిమ్ సోదర, సోదరీమణులు నెల రోజుల పాటు ఉపవాసదీక్షలు చేస్తున్న సందర్భంలో వారితో పాటు సకల ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఏకతాటిపైకి వచ్చి సంఘటితంగా పనిచేసేందుకు గాను టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని ఉద్యోగులందరిని ఐక్యం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాల ఉద్యోగ సంఘాలు ఖమ్మం జిల్లా కమిటీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అయన పిలుపునిచ్చారు. ఉద్యోగులందరం ఐక్యంగా ఉంటేనే మన హక్కులను సాధించుకోవడం సులభమౌతుందన్నారు. టీజీవో రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైన తరువాత తొలిసారిగా ఖమ్మం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా నాయకత్వం, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్సులు, మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్సులు, రాష్ట్ర కార్యవర్గం కోశాధికారి ఉపేందర్ రెడ్డి, మహిళా ప్రతినిధి దీపారెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదగిరి గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ గౌడ్ ను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ అధ్యక్షులు రమేష్ , జిల్లా కోశాధికారి శేషు ప్రసాద్, మహిళా అధ్యక్షులు ఉషశ్రీ, కార్యదర్శి సుధారాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు నయీమ్ పాష, ఫిరోజి గణేష్, జినక వెంకన్న, జెవి రామకృష్ణ, కృష్ణారావు, హరికిషన్, పుష్పరాజ్, సాదిక్ ఆలీ, ఏవిఎన్ రాజు, నరేష్, మంజుల, విజయలక్ష్మి, రామమూర్తి, బాలాజీ, తమ్మిశెట్టి శ్రీనివాస్, సాంబయ్య, అయూబ్ ఖాన్, నాగమణి, రమణ, సతీష్ రెడ్డి, విక్రమ్, నాగేశ్వర రావు, భద్రాద్రి జిల్లా టీజీవో అధ్యక్ష కార్యదర్సులు సంగం వెంకట పుల్లయ్య, విజయ్ కుమార్ లు, బానోతు దస్రు, కోశాధికారి కస్తాల వెంకటేశ్వర్లు, ఖాసీం, ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ నాయకులు కొణిదల శ్రీనివాసరావు, గుంటుపల్లి శ్రీనివాసరావు, పొట్టపింజర రామయ్య, గంగవరపు బాలకృష్ణ, తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ, జయపాల్, విజయ్ కుమార్, దుర్గా ప్రసాద్, ఆయుష్ ప్రకాష్, టీజీవో మాజీ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త ఖాజామియా, ఖమ్మం జిల్లా మైనారిటీ ఉద్యోగుల సంఘం (అల్ మేవా) అధ్యక్షులు యాకూబ్ పాషా, ప్రధాన కార్యదర్శి మదార్ సాహెబ్, పాషా, జమీర్, మొహినుద్దీన్, తాజుద్దీన్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా నాయక్, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు హకీమ్, సలీం, పంతులు, కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ సంఘాలైన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి. నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, రంజాన్, మహమ్మద్ అలీ, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రంగారావు, మాజీ అధ్యక్షులు మధు, ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగేశ్వర రావు, కార్యదర్శి విజయ్, ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, సిపిఎస్ జిల్లా కార్యదర్శి చంద్రకంటి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు









**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాలలో సోమవారం శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలు సంబురంగా జరిగాయి. నూతన తెలుగు సంవత్సరానికి సాంప్రదాయ సిద్ధంగా విద్యార్థులు స్వాగతం పలికారు. పాఠశాలను మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేసి, సాంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు కనువిందు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని విద్యార్థులు ఆరగించి తెలుగు సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరాదిలో ప్రతి ఒక్కరిలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించడానికి ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరిలో సాంప్రదాయ వెలుగులు నింపుతుందన్నారు. మన తెలుగు సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కోధినామ ఉగాదీ.........

**క్రోధంతో దుర్గుణాలను అంతమొందించు ఈ ఏడాది (కవిత)**

తెలుగు లోగిళ్లలో చైత్రమాస తొలి ఉషోదయం ఉగాది
శిశిరాన్ని అంతమొందించి వసంతమై అంకురించింది
శ్రీ క్రోధి నామవత్సరమై అరుదెంచావా ఉగాదీ
క్రోధం తో దుర్గుణాలను అంతమొందించు ఈ ఏడాది

ఆశల తోరణాలు కట్టి ఆహ్వానం పలుకుతున్నాం
మా ఆశలు నెరవేర్చి ఆనందోత్సాహాలు అందించు
మాలో అంతరాల భావజాలాన్ని అంతమొందించు
అందరం సమానమనే భావనను ప్రసాదించు

మండుతున్న ఎండల్లో ఊపిర్లు ఊగిసలాడు తున్నవి
కోయిలమ్మల గొంతు తడిపి కొత్త రాగం పలికించమ్మా
రాజపూజ్యం రాకపోయినా రందీలేని బ్రతుకు ప్రసాదించు
షడ్రుసుల సమ్మేళనంలా మానవాళిని సమైక్యంగా ఉంచమ్మా

కష్టజీవులు మోముల్లో కనిపించవమ్మా ఉగాది
ఊసులను ఎడబాపి ఉషస్సులు అందించమ్మా ఈ ఏడాది
అందరిలోఅంత శత్రువులను అంతమొందించమ్మా
ఆరోగ్యం ఆనందం ఆప్యాయత లు ప్రసాదించమ్మా

ఆరుపదుల ఏండ్లకు వచ్చావా శ్రీ క్రోధి నామ ఉగాదీ
అతిథిలా వచ్చిపోకు అందరి ఆకాంక్షలూ నెరవేర్చు ఈ ఏడాది
నీ ఆగమనంతో జీవనం ఆనందమయం కావాలి
అ న ు బ ,  ా త  ు ల స్నేహాబంధాలు,బంధుత్వాలు అంకురించాలి



గుండు మాధవరావు
ఆర్టీసీ ఉద్యోగి
మొబైల్:7382857476

## వైరా నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వైరా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పణితి సైదులు తల్లి చనిపోయినందున వారి కుటుంబాన్ని, ఫిషరిష్ చైర్మన్ రహీంకు ఆపరేషన్ అయినందున అతన్ని పరామర్శించి ఓదార్చారు. ఏన్కూర్ మండలంలోని కేసుపల్లి గ్రామంలో శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సోదరుని కుమారుడు చనిపోయినందున వారి కుటుంబాన్ని, కాలనీ నాచారంలో మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు తండ్రి చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. జూలూరుపాడు గ్రామంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, గోసు మధు, లేళ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలి

- **రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
- **శీనన్న చేతుల మీదుగా ధూప దీప నివేదన అర్చక సంఘ పంచాంగం ఆవిష్కరణ**
- **అర్చకుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలుగువారి కొత్త ఏడాది అయిన శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలని, రాష్ట్రంతో పాటు దేశం మంచి దిశగా పయనించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మంలోని ఎస్సార్ కన్వెన్షన్ లో జిల్లా ధూప, దీప నివేదన అర్చక సంఘం



ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. శ్రీ క్రోధి ఏడాది రౌద్రావతారంలో ఉంటుందని పండితులు చెబుతున్నారని.. చల్లగా సాగాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నానని అన్నారు.

**సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి.. హైదరాబాదులో అర్చకులతో సమావేశం నిర్వహించి ప్రధాన సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భగవంతుడికి, భక్తుడికి అనుసంధానకర్తగా ఉండే అర్చకులకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటామని అభయం ఇచ్చారు. అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అర్చకులు మంత్రి పొంగులేటిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో..: వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, ధూప, దీప నివేదన అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి అన్నావజ్జుల ప్రసాద శర్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం బొట్ల ఫణి కుమార శర్మ, కురుమేటి రామకృష్ణ శాస్త్రి, ఇంగువ సంగమేశ్వర శర్మ, నందుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో మధిర వ్యక్తికి గోల్డ్ అప్రైజర్ శ్రీపాద జగదీష్ కు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 88 సంవత్సరాల స్నాత కోత్సవం సందర్భంగా 2023-24 జాతీయ స్థాయిలో బెస్ట్ పర్ఫామెన్స్ ప్రదర్శించిన వారికి అవార్డులు ప్రకటించారు గోల్డ్ అప్రైజర్ కు సంబంధించి జాతీస్థాయిలో మధిరకు చెందిన శ్రీపాద జగదీష్ కు జాతీయస్థాయిలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు ఇచ్చినారు. జాతీయ స్థాయిలో మధిర లో ఓవర్సీస్ బ్యాంకులో గోల్డ్ అప్రైజర్ గా అత్యుత్తమ సేవలందించిన శ్రీపాద జగదీశ్ కు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు జాతీయ స్థాయిలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు రావడం పట్ల మధిర ఐఓబి మేనేజర్ టి. సంగీత్ మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వినియోగదారులు జగదీష్ కు అభినందనలు తెలిపారు.

## పద్మశాలి సంఘ నూతన కమిటీ ఏర్పాటు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** శ్రీ భావన ఋషి చైతన్య పద్మశాలి సేవా సంఘం పాండురంగాపురం మరియు 3వ డివిజన్ ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ అనుబంధ సంఘం వారి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి ఆదేశానుసారం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది .3వ డివిజన్ అధ్యక్షులుగా చిలుకోటి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గా మోరం శ్రీనివాసరావును కుల బంధువులు ఏకాభిప్రాయంతో నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్ధన్, బండారు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుడ్ల శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉద్యోగ విభాగ అధ్యక్షులు దుస్సా సత్యనారాయణ , యువజన విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్, పంతంగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో గోశాలకు దాణా వితరణ కార్యక్రమం

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్:** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల వారికీ ఫాల్గుణ మాసం బహుళ అమావాస్య, విశేషమైన తిథి (సోమావతి అమావాస్య ) పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యుల ద్వారా సేకరించిన రూ.47,000/-ల విలువ గల గో దాణాను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు సభ్యులు సూరినేటి మల్లేశం, గజ్జి సూర్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, సుబ్బారావు, మోతుకూరి భద్రయ్య, సుంకరి యెల్లారావు, చల్లా రమేష్ , వంగవీటి శ్రీనివాసరావు, అర్వపల్లి రామకృష్ణ, దొంగరి శివకృష్ణ, విశ్వనాథం తదితరులతో పాటు గోశాల భాద్యులు దాతలందరకు ధన్యవాదములు తెలిపి, గోప్రేమికులకు, దాతలందరకు అన్నప్రసాద వితరణ చేసినారు.

## నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(NHA ), R&B నిర్వహించు సర్వేలో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ సభ్యులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర - ఖమ్మం, మధిర - విజయవాడ R&B రోడ్డుపై నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(%చీనాా×% ) నిర్వహించు సర్వేలో పాల్గొని సర్వే వలన ఉపయోగాలు, సూచనలు తెలియజేసిన హ్యూమన్ రైట్స్ సభ్యులు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే ఈ సర్వేలో రోడ్డుపై ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్ని హెవీ వెహికల్స్ ట్రాక్టర్లు,ఆటోలు, ఎన్ని బైకులు తిరుగుతున్నాయని సర్వే చేయడం జరుగుతుంది. సర్వేని ఆధారం చేసుకుని ఇది నేషనల్ హైవే అథారిటీ వారి యొక్క లిమిట్ ఆధారంగా చేసుకొని ఈ రోడ్లను హైవే గా నిర్ణయించే అవకాశం ఉద్దేశంతో ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వేలో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ కన్నెపోగు వెంకటేశ్వర్లు (కె.వి.ఆర్) పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వృద్ధురాలిని బంధువుల వద్దకు చేర్చిన ఆర్కే ఫౌండేషన్





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :**కొన్ని రోజుల క్రితం అంబేద్కర్ సెంటర్ వద్ద అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని వృద్ధురాలిని స్థానికుల సమాచారం మేరకు మధిర టౌన్ %ంఱ% సంధ్య ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ లు తగు వైద్య చికిత్సలు అందించి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలించగా.అదే క్రమంలో సోషల్ మీడియాలో గుర్తు తెలియని వృద్ధురాలి వార్త విన్న బంధువులు పెద్దాపురం గ్రామానికి చెందిన మొగలాబీగా గుర్తించి ఆర్కే ఫౌండేషన్ ని, మధిర టౌన్ పోలీసు వారిని సంప్రదించి వారి కుమార్తె అల్లుడు నాగూర్ బి కాశీం షరీఫ్ లు వృద్ధురాలు మొగలాబి నీ వారి స్వగ్రామం తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అత్యంత దినస్థితిలో రోడ్డుపై ప్రాణాపాయ స్థితిలో ఉండగా కాపాడిన ఆర్కే ఫౌండేషన్ కి మధిర టౌన్ %ంఱ% సంధ్యకి బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నున్నా మాధవరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గారు సోమవారం గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో పార్టీ మార్కెట్ కార్మిక సంఘం నాయకులు నున్నా మాధవరావు స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో తన విజయానికి సహకరించాలని ఈ సందర్భంగా నామ వారిని కోరారు. మార్కెట్ ఏరియా కార్మిక వర్గం, ప్రజల ఓట్లు తనకే వేసేలా కృషి చేయాలని నామ వారిని కోరారు. అన్ని విధాలా సహకరించి, నామ విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నున్నా మాధవరావు, వ్యాపార ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, స్థానిక కార్పోరేటర్ తోట వీరభద్రం, స్థానిక వ్యాపార ప్రముఖులు నున్నా సత్యనారాయణ, నామ సేవా సమితి నాయకులు రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:**తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా 7వ డివిజన్ ఖానాపురంలో నూతనంగా నిర్మించిన కృష్ణుని గుడి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బాలాజీనగర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మలీదు జగన్, దండా జ్యోతిరెడ్డి, పల్లెబోయిన చంద్రయ్య యాదవ్, లక్ష్మీ నారాయణ, స్వరూప, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

- **జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తెలుగు సంవత్సరా ది ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఒక్కరికీ ఇంట్లో సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియా లని ఆకాంక్షించారు. జీవితంలో సుఖం, దుఃఖం కష్టం నష్టం అన్ని ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడలానే సందేశం ఉగాదికి తయారు చేసే షడ్రుచుల సమ్మేళనం తెలియజేస్తుందని పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇచ్చిన మెజారిటీని రాహుల్ గాంధీకి ఇచ్చి ప్రధానిగా చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి, సంక్షేమం సునాయాసంగా సాధించవచ్చని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో నూతన ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు.

# విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురైన రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎంనీ పట్టించుకోని అధికారులు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 8 దుమ్ముగూడెం :** మండల పరిధి రామచంద్రుని పేట ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల కి చెందిన ఏఎన్ఎం రేసు పార్వతి తన విధులు నిర్వహిస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల అవ్వగా ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిప్యూటీ వార్డెన్ ఏటీడీవో ఐ టి డి ఏ డి డి లు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు సోంది మల్లుదొర రేసు ఆదినారాయణమూర్తిలు అన్నారు తన విధి నిర్వహణలో భాగంగా ఈనెల 5వ తేదీన సాయంత్రం ఏడు గంటల సమయంలో పాఠశాల విద్యార్థినికి వైద్యం చేయించే నిమిత్తం పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మారాయిగూడెం గ్రామ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో ఏఎన్ఎం పార్వతి ఎడమ కాలు కుడి చెయ్యి చెస్ట్ ఎముక లు విరగడంతోపాటు శరీరంలో అనేక చోట్ల గాయాలయ్యాయని స్పృహ కోల్పోయి ఉన్న తనను కుటుంబీకులు హుటాహుటిన భద్రాచలం తరలించి చికిత్స చేయించగా ఇప్పటికే సుమారుగా 60 వేల రూపాయలు ఖర్చు అయినట్లు వారు తెలిపారు విధి నిర్వహణలో ఉన్న ఏఎన్ఎం పార్వతి ప్రమాదానికి గురై తీవ్ర గాయాలవ్వగా పార్వతీ నీ పరామర్శించి మెరుగైన వైద్య సదుపాయం అందించవలసిన పాఠశాల యజమాన్యం ఐటీడీఏ అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని కనీసం ఈ విషయాన్ని ఐటీడీఏ పిఒ కి తెలపడం బాధాకరమని అన్నారు ఓ ఆదివాసి యువతికి అది విధి నిర్వహణలో ఉండగా ప్రమాదం జరిగితే అధికారులు వ్యవహరించవలసిన తీరు ఇదేనా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు రామచంద్రన్ పేట ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం రేసు పార్వతి ప్రమాదం పట్ల అధికారులు వ్యవహరించిన తీరుపై ఐటిడిఏ పిఓ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు ఇప్పటికైనా ఐటీడీఏ అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏఎన్ఎం పార్వతి కి వైద్యానికి అయినా డబ్బులను ఆ కుటుంబానికి ఇప్పించడంతోపాటు మెరుగైన వైద్యం అందించాలని అదేవిధంగా మరో మూడు నెలల పాటు ఆమె మంచానికి పరిమితమై ఉండవలసిన పరిస్థితి ఏర్పడడంతో పూర్తి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు



**రామచంద్రును పేట బాలికల ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం రేసు పార్వతికి ఐటీడీఏ అధికారులు న్యాయం చేయాలి**



రామచంద్రన్ పేట బాలికల ఆశ్రమ పాఠశాలకు ఏఎన్ఎం రేసు పార్వతి విధి నిర్వహణలో ప్రమాదానికి గురై కాళ్లు చేతులు విరిగి ఒళ్లంతా గాయాలే పాలై ఎటు కదలలేక మంచానికి పరిమితమైందని ప్రమాదానికి గురైన ఏఎన్ఎం రేసు పార్వతికి ఐటీడీఏ పూర్తిస్థాయిలో బాధ్యత వహించి ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఇప్పటివరకు వారి కుటుంబ సభ్యులు ఆమె వైద్యం నిమిత్తం ఆపరేషన్ నిమిత్తం ఖర్చు చేసిన మొత్తాన్ని ఐటీడీఏ ద్వారా ఆ కుటుంబానికి ఇచ్చి న్యాయం చేయాలని ఆశ్రమ పాఠశాలలో హాస్టల్లో పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఎన్ఎం ల సంఘం విజ్ఞప్తి చేసింది ఆమె కోలుకునే వరకు ప్రతినెల వేతనం ఆమెకి ఇవ్వాలని అన్నారు 24 గంటలు ఆశ్రమ పాఠశాలలు ఆస్టళ్లలో అందుబాటులో ఉంటూ విద్యార్థినీ విద్యార్థులకు ఎటువం టి అనారోగ్య పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్త వహిస్తున్న ఏఎన్ఎంలు మాత్రం రక్షణ లేకుండా పోయిందని ఇకనుండి అయినా ఐటీడీఏ అధికారులు ఏఎన్ఎం లకు రక్షణ కల్పిస్తూ జరగరాని ప్రమాదాలు ఏదైనా జరిగితే ఐ టి డి ఏ వారికి అన్ని విధాల అండగా నిలవాలని ఏఎన్ఎంల సంఘం విజ్ఞప్తి చేసింది

# ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్స్ స్కావెంజర్స్ బ్రతుకులు మారేనా

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ స్కావేంజర్స్ బ్రతుకులు ఏటువంటి ఎదుగు బొదుగు లేక అగమ్య గోచరంగా తయారైనవి గత బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించింది ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్వీపర్స్ స్కాంవేంజర్స్ జీవితాల్లో వెలుగులు నింపాలని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్ స్కావేంజర్స్ అసోసియేషన్ యూనియన్ ఎఐటియుసి జిల్లా అధ్యక్షురాలు ఎల్ మీరాబీ, మరియు యూనియన్ సభ్యురాలు చింతల ఆదిలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 800 మంది రాష్ట్ర వ్యాప్తంగా 26000 మంది పనిచేస్తున్నారని గత ప్రభుత్వం రూ. 2,500/- లు గౌరవ వేతనం ఇచ్చింది



అదే ప్రభుత్వం కరోనా సమయంలో పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ స్కావేంజర్స్ ను తొలగించింది అప్పటి నుండి ఎటువంటి వేతనాలు లేక ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీస్ చేస్తున్నామని పాఠశాలల వారు కొంత మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వారు కొంత సొమ్ము ఇస్తున్నారని అనమవి రూ. 1500/-లు అని ఆ పదిహేన వందల తోనే కుటుంబాలను పోషించుకుంటూ బ్రతుకులీడుస్తూ పాఠశాలల్లో ఉద్యమం పాఠశాలలు తెరిచిన దగ్గర నుండి సాయంత్రం పాఠశాలలు మూసే వరకు 8 గంటలు పిల్లలకు అన్ని పనులు చేస్తూ పాఠశాల ఆవరణలో చెట్లకు నీరు పోస్తూ మధ్యాహ్నం పిల్లలకు అన్నం పెడుతూ వస్తున్నామని ఏదోఒక రోజు మిల్లీ మిమల్ని పనిలోకి తీసుకుంటారని ఆవెదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మా బ్రతుకులు మారుతాయని ఆశపడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్స్ స్కావేంజర్స్ ను కొనసిగిస్తామని హమి ఇచ్చారని ఇచ్చిన హామీ అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ స్కావేంజర్స్ జీవితాల్లో వెలుగులు నింపాలని లేదంటే వేలాదిమంది కార్మికులు రోడ్డున పడ్తారని ప్రభుత్వాన్ని తెలియజేశారు.